

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శనివారం | అక్టోబర్ 28 2023 | www.navatelangana.com



ప్రతిపక్షాలను గెలిపిస్తే తెలంగాణ అంధకారమే..

- చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఏ అవినీతికీ పాల్పడలేదు
- నాపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదు
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాష్ గౌడ్
- పెద్ద షాపూర్‌లో ప్రజా ఆశీర్వాద సభ 2లో...

కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, తాండూర్, ఎల్బీనగర్ టికెట్ల కేటాయింపు

కాంగ్రెస్ తన రెండో జాబితాను విడుదల చేసింది. 45 మందితో ఆ పార్టీ లిస్టును విడుదల చేసింది. ఈ లిస్టులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 6 స్థానాల్లో టికెట్లు కేటాయించింది. మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, తాండూర్, ఎల్బీనగర్ స్థానాలకే టికెట్లను కేటాయించింది. శేరిలింగంపల్లి, తాండూర్‌లో వలస నేతలు జగదీష్‌గౌడ్, బుయ్యని మనోహర్‌రెడ్డిలకు టికెట్ కేటాయించింది. మహేశ్వరంలో ఊహించినట్టుగానే కేఎల్ఆర్‌కు వచ్చింది. రాజేంద్రనగర్‌లో బీసీ నేత కస్తూరి నరేందర్‌ముదిరాజ్‌కు టికెట్ దక్కింది. ఇబ్రహీంటప్నంలో మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎల్బీనగర్ మధుయాష్కిలు టికెట్ దక్కించుకున్నారు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి


కేఎల్ఆర్
మహేశ్వరం


జగదీశ్వర్‌గౌడ్
శేరిలింగంపల్లి


కస్తూరి నరేందర్
రాజేంద్రనగర్


మల్‌రెడ్డి రంగారెడ్డి
ఇబ్రహీంపట్నం


బుయ్యని మనోహర్‌రెడ్డి
తాండూర్


మధుయాస్కీ
ఎల్బీనగర్

ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి

- పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి 5లో...
- ఓటు కోసం 31వరకు దరఖాస్తు చేసుకోవచ్చు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలన

భారీగా నగదు పట్టివేత

- కొత్తూర్‌లో రూ.7లక్షలు, తాండూర్‌లో రూ.2.50లక్షలు పట్టుకున్న పోలీసులు 8లో...
- జిల్లాలో విస్తృతంగా కొనసాగుతున్న తనిఖీలు
- రూ.50వేలకు మించి తీసుకెళ్లొద్దని సూచన

స్పీడ్ పెంచిన కాంగ్రెస్

- నేడు కాంగ్రెస్ విజయభేరి సభలు
- తాండూర్, పరిగి, చేవెళ్ల నియోజకవర్గాల్లో సభలు
- హాజరుకానున్న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే, టీపీసీసీ రేవంత్, పార్టీ రాష్ట్ర అగ్ర నేతలు
- అన్ని ఏర్పాట్లు చేసిన పార్టీ శ్రేణులు
- భారీ జన సమీకరణకు కసరత్తు



నవతెలంగాణ-చేవెళ్ల

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కడంతో కాంగ్రెస్ స్పీడ్ పెంచింది. ఇటీవలె రాహుల్ గాంధీ బస్సుయాత్ర సక్సెస్ కావడంతో ఆ పార్టీ అగ్ర నేతలతో యాత్రలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగా శనివారం వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలో విజయభేరి బస్సు యాత్ర నిర్వహిస్తోంది. వికారాబాద్ జిల్లా తాండూర్, పరిగి, రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సభలు ఉండనున్నాయి. ఈ సభలకు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర అగ్ర నేతలు హాజరుకానున్నారు.

ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రతీ నియోజకవర్గంపై దృష్టి పెట్టంది. ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆ పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. నేడు సభలు నిర్వహించే నియోజకవర్గాల్లో సైతం ఆ పార్టీ బలంగా ఉంది. పరిగిలో డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డికి పార్టీ టికెట్ కేటాయించింది. చేవెళ్లలో భీం భరత్‌కు టికెట్ కేటాయించింది. ఇక తాండూర్‌లో డీసీసీబీ చైర్మెన్ మనోహర్‌రెడ్డికి టికెట్ దక్కింది.

మిగతా 2లో...

కాటేదాన్‌లో సీఐటీయూ సీనియర్ నాయకులు ఎన్వి భాస్కరరావు వర్ధంతి

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

సీఐటీయూ సీనియర్ నాయకులు ఎన్వి భాస్కరరావు వర్ధంతిని కాటేదాన్‌లోని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికుల సమస్యల మీద రాజులేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భాస్కర్ రావు అని అన్నారు. నిరంతరం కార్మికుల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై కృషి చేశాడని కొనియాడారు. సీఐటీయూ ఏర్పడ్డ 1970 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ప్రథమ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు. ఆ రోజుల్లో ఉన్న ఈసీఐఎల్, బీడీఎల్, హెచ్ఏఎల్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలలో కార్మికులను చైతన్యం పరిచే అక్కడ యూనియన్లు స్థాపించడం కోసం ప్రధానంగా కృషి చేసినట్టు తెలిపారు. ప్రధానంగా రాజేంద్రనగర్ ప్రాంతంలో కాటేదాన్ క్లస్టర్ పారిశ్రామిక ప్రాంతం 1978 సంవత్సరంలో గగన్‌పాడ్ మెడిసిన్‌కు సంబంధించిన పరిశ్రమలో మొదటి సీఐటీయూ యూనియన్ అధ్యక్షుడిగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, రాజేంద్రనగర్ మండల కాటేదాన్ క్లస్టర్, కమిటీ సీఐటీయూ నాయకులు స్వామి, శ్రీను, భాస్కర్, ప్రవీణ్, సచిన్, చాంద్ పాషా, విక్రమ్, నరసింహారెడ్డి, సువార్త, హైమావతి ప్రేమాజీ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 2
రంగారెడ్డి - వికారాబాద్
శనివారం | అక్టోబర్ 28 2023 | www.navatelangana.com

విద్యుత్ తీగలు తగిలి పెయింటర్ మృతి

నవతెలంగాణ-శంషాబాద్

విద్యుత్ తీగలు తగిలి విద్యుద్ఘాతానికి గురై ప్రమాదవశాత్తు కార్మికుడు మరణించిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఏ.శ్రీధర్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గోరంపూర్ జిల్లాకు చెందిన మహేందర్ కుమార్ పాస్వాన్, యోగేందర్ కుమార్ వీరేందర్ పాస్వాన్ బతు కుదెరువు నిమిత్తం శంషాబాద్‌కు వలస వచ్చారు. ముగ్గురు కలిసి రాళ్లగూడ ఇంద్రానగర్ దొడ్డి కాలనీలో నివాసముంటూ పెయింటింగ్ వృత్తి చేసుకొని జీవనం సాగిస్తు న్నారు. యోగేందర్ కుమార్(44) నర్కూడ గ్రామంలోని నాగిరెడ్డి ఇంటి వద్ద పెయింటింగ్ పని కోసం వెళ్ళాడు. ఇంటి వద్ద పనిచే స్తుండగా చేతిలో ఉన్న ఇనుప పైపు విద్యుత్ తీగలకు తగిలి విద్యుద్ఘాతానికి గురయ్యాడు. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలు సుకున్న మహేంద ర్‌కుమార్, వీరేందర్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు లు శవాన్ని స్వాధీనం చేసుకొని ఉస్మానియా మార్చు రీకి తరలించారు. బాధి తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బీఆర్ఎస్ గచ్చిబౌలి డివిజన్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



బీఆర్ఎస్ గచ్చిబౌలి డివిజన్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి గచ్చి బౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. బూత్ లెవల్‌లో కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన కార్యక ర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, శ్రీను పటేల్, విజయ్ భాస్క ర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, సతీష్ ముదిరాజ్, అంజమ్మ, ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ పెంచిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవలే ఆయన బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. అయితే గత ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి పైలెట్ రోహిత్‌రెడ్డి గెలిచారు. అనంతరం ఆయన బీఆర్ ఎస్‌లో చేరారు. దాంతో ఈ స్థానాన్ని కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆ మూడు నియోజకవ ర్గాలు పార్టీ బలంగా ఉందని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. దాంతో ఇక్కడ ఎలాగైనా గెలవాలని పార్టీ తీవ్రంగా శ్రమిస్తోంది.

అగ్రనేతలతో ప్రచారం

తాండూర్, పరిగి, చేవెళ్లలో పార్టీ అగ్ర నేతలతో ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రణాళికలు సిద్ధం చేసింది. తాండూర్, పరిగి.. కర్నాటకకు దగ్గర ప్రాంతాలు కావడంతో ఆయా నియోజకవర్గాల్లో నిర్వహించే సభలకు కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హాజరుకానున్నారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో డీకే తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించే సభలకు డీకే హాజరకానుండడం ఆసక్తిగా మారింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో పాలనపై మాటల యుద్ధం నడుస్తోంది. అయితే వీటికి డీకే నుంచి ఎలాంటి సమాధానం వస్తుందని, బీఆర్ఎస్ ఆరోపణలను డీకే ఎలా తిప్పికొడుతారని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే డీకే ప్రచారంతో కార్యకర్తల్లో జోష్ నిండనుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

విజయభేరీ జనసభను విజయవంతం చేయండి

వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు, పరిగి అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-పరిగి



కాంగ్రెస్ విజయభేరి జనసభను విజయవంతం చేయండి అని డీసీసీ అధ్యక్షుడు, పరిగి అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ విజయ భేరీ జనసభలు శనివారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తాండూర్‌లోని భద్రేశ్వర చౌక్ వద్ద మధ్యాహ్నం 2 గంటలకు, పరిగి పట్టణ కేంద్రంలో సాయంత్రం 4 గంట లకు ఉంటుందని తెలిపారు. ఈ సభకు తెలంగాణ, కర్నాటక పీసీసీలు రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క హాజరు కానున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎ త్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)



మహేశ్వరం నియోజకవర్గం :

మహేశ్వరం కాంగ్రెస్ టికెట్ కేఎల్ఆ ర్‌కు దక్కింది. ఇక్కడ బీఆర్ఎ స్ నుంచి మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మంత్రిపై బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని భావించిన కాంగ్రెస్.. కేఎల్ ఆర్‌తో సంప్రదింపులు జరిపింది. ఢిల్లీ పెద్దలు కేఎల్ఆర్‌ను మహేశ్వరంలో నిలబెట్టేందుకు ఒప్పించారు. దానికి కేఎల్ఆర్ ఒప్పుకోవడంతో మహేశ్వరం టికెట్‌ను కాంగ్రెస్ కేఎల్ఆర్‌కే కేటాయించింది.

శేరిలింగంపల్లి నియోజకవర్గం :

శేరిలింగంపల్లి టికెట్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్‌కు దక్కింది. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఉన్నారు. ఆయనపై జగదీశ్వర్‌గౌడ్ పోటీ చేయనున్నారు. అయితే జగదీశ్వర్‌గౌడ్ ఇటీవలె రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. దాంతో ఆయనకే పార్టీ టికెట్ కేటాయించింది. ఇక్కడ కాంగ్రెస్ నుంచి జెరిపాటి జైపాల్, రఘునాథ్‌యాదవ్, సత్యనారాయణరావులు టికెట్ ఆశించారు. కానీ వీరికి నిరాశే మిగిలింది.

రాజేంద్రనగర్ నియోజకవర్గం :

రాజేంద్రనగర్ టికెట్ కస్తూరి నరేందర్‌ముదిరాజ్‌కు దక్కింది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఉన్నారు. అయితే కాంగ్రెస్ నుంచి ఈ టికెట్‌ను జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కూడా ఆశించారు. కానీ కాంగ్రెస్ మాత్రం నరేందర్ ముదిరాజ్ వైపే మొగ్గు చూపింది. ఈ నియోజవకర్గంలో బీసీ ఓటర్లు అధికంగా ఉండడంతో రెండు పార్టీలు బీసీలకే టికెట్ కేటాయించాయి. వీరి మధ్య పోటీ హోరాహోరీగా ఉండనుంది.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం :

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ మల్‌రెడ్డి రంగారెడ్డికి దక్కింది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బరిలో ఉన్నారు. వీరి మధ్య పోటీ హోరాహోరీగా ఉండనుంది. అయితే కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించిన దండెం రాంరెడ్డి, మల్రెడ్డి నిరంజన్‌రెడ్డిలకు నిరాశే మిగిలింది.

తాండూర్ నియోజకవర్గం :

తాండూర్ కాంగ్రెస్ టికెట్ డీసీసీబీ చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి దక్కింది. ఈయన ఇటీవలె బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దాంతో పార్టీ బుయ్యని మనోహర్‌రెడ్డికే టికెట్ కేటాయించింది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అభ్యర్థిగా ఉన్నారు. ఇక్కడ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ ఉండనుంది.

శంషాబాద్‌లో పోలీస్, మిలిటరీ కవాతు



నవతెలంగాణ-శంషాబాద్

వచ్చే నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని సీఐ ఎస్ఎఫ్, సీఏపీఎఫ్ శంషాబాద్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం శంషా బాద్‌లో కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా జరిగే విధంగా ఉండేందుకు ఈ మార్చ్ నిర్వహి స్తున్నట్టు శంషాబాద్ జోన్ డీసీపీ కే.నారాయణరెడ్డి తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు.



ప్రతిపక్షాలను గెలిపిస్తే తెలంగాణ అంధకారమే..



నవతెలంగాణ-శంషాబాద్

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలకు 115 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులు దొరకడం లేదని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. అభ్యర్థులను ప్రకటించే స్థితిలో లేని పార్టీలు.. అధికారంలోకి వస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ ఎస్‌వీఆర్ గార్డెన్‌లో మండల స్థాయి బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ ఆ పార్టీ మండల అధ్యక్షులు కె.చంద్రారెడ్డి అధ్యక్షత న జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ హాజరై మాట్లాడారు.. సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర సంవ త్సరాల కాలంలో రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటు న్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన రైతుబంధు ఎన్నికల కోడ్ సాకుతో కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో 24 గంటల ఉచిత విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, ఇతర పథకాలు ఎక్కడైనా అమల్లో ఉంటే చూపాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ కాపీ కొట్టిందన్నారు. గ్యారంటీ లేని పార్టీ వాళ్లను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ తాను అవినీతిపరుడనని, రూ.10 కోట్ల విలువైన భూములు కొట్టేసానని మీడియాలో కొన్ని కథనాలు రాస్తున్నారని అన్నారు. వాస్తవాలుంటే నిరూపించాలని, ఎన్నికల సమయంలో మీడియా తమ బాధ్యతను విస్మరించి అబద్ధపు ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. తాను టీడీపీలో గెలిచి రాజేంద్రనగర్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ వద్ద మాట తీసుకొని అధికార పార్టీలో చేరానని అన్నారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం 111 జీవో అమల్లో ఉన్న శంషాబాద్‌లో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశానని అన్నారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్.గణేష్ గుప్తా, ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్వీరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ కే. సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నీలం మోహన్, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ సొసైటీ చైర్మన్లు వెంకటేష్‌గౌడ్, బొమ్మ దవణ కర్‌గౌడ్, శ్రవణ్ కుమార్‌గౌడ్, రామ్‌నాథ్, బుర్కుంట సతీష్, సర్పంచులు దండు ఇస్తారి, నీల నాయక్, రాజ్‌కుమార్, డి.రమేష్‌యాదవ్, మంచాల రా జిరవి, దేవానాయక్, రేణుక రాజు, రాంగోపాల్, కోడూరు నరసమ్మ కర్రె బుచ్చమ్మ నాయకులు మంచర్ల మోహన్ రావు, గాదె రాజశేఖర్, గుడాల కృష్ణ, జగన్‌గౌ డ్, ఆనెగౌని శ్రీకాంత్‌గౌడ్, ఎన్.రాజశేఖర్‌గౌడ్, నీరటి శేఖర్, గుండాల విశ్వనాథం, తాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎక్మోతో 11 నెలల పాప ప్రాణాలు కాపాడిన కిమ్స్ కడల్స్ వైద్యులు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

నిండా ఏడాది కూడా నిండని ఓ పసిపాప ప్రా ణాలను గచ్చిబౌలిలోని కిమ్స్ కడల్స్ వైద్యులు ఎక్మో సపోర్టుతో నిలబెట్టామని వైద్యులు తెలిపారు. తీవ్రమైన న్యుమోనియాతో చేరిన ఈ పాపకు ఆస్పత్రికి చెందిన లీడ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ సుమన్ లీంగా బత్తిన, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఇంటెన్సి విస్ట్ డాక్టర్ అలేఖ్య నేతృత్వంలో చికిత్స అందించారు. ఈ పాపకు అందించిన చికిత్స వివరాలను వివరించారు. '11 నెలల వయసున్న అన్విక అనే పాపకు హెచ్1ఎన్1 (స్వైన్ ఫ్లూ), న్యుమోనియా సోకింది. ఆమెను ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్ మీద పెట్టి చికిత్స అందించినా ఆమెకు తగినంతగా ఆక్సిజన్ అందక పోతుండటంతో గచ్చిబౌలి లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి పంపారు. వెంటనే పాపను ఎక్మో సపోర్టు మీద పెట్టి, పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించాం. అలా ముందుగా 22 రోజుల పాటు ఎక్మో సపోర్టు పెట్టడంతో పాటు, మరో పది రోజులు ఐసీయూలో ఉంచి చికిత్స చేయాల్సి వచ్చింది. ఎట్టకేలకు పాప పూర్తిగా కోలుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జి చేశాం' అని తెలిపారు.

నవతెలంగాణ
3
రంగారెడ్డి
శనివారం అక్టోబర్ 28 2023 www.navatelangana.com

ఎన్నికల ప్రచారంలో డాక్టర్ సబితా ఆనంద్

నవతెలంగాణ-బంట్వారం



వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ మెతుకు సబితాఆనంద్ శుక్రవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్రెపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ... కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం రైతుబంధు ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేశారు.

'స్వేరోస్ సేవలు మరవలేనివి'

నవతెలంగాణ-మొయినాబాద్



స్వేరోస్ నెట్‌వర్క్‌లో సేవలందించిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని స్వేరోస్ రాష్ట్ర నెట్‌వర్క్ కో కన్వీనర్ కర్రోళ్ళ సత్యం అన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లా మాను కొండూరు మండలానికి కొండ్ర సంపత్ అనారోగ్యంతో బాధ పడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న స్వేరోస్ టీం బాధితుడు సంపత్‌ను కలిసి, మనోధైర్యం కల్పించి, రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి శ్యామ్, ఇల్లందు రామ్ రత్నం, సురేందర్, రాజు ,జంగం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఫిరోజ్‌నగర్‌లో ఇంటింటికీ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం



నవతెలంగాణ-మాడ్గుల

మండలం ఫిరోజ్‌నగర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా శుక్రవారం గ్రామ నాయకులు ఇంటింటికీ ప్రచారం చేశారు. గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా వచ్చే ఎలక్షన్‌లో గెలిస్తే ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బన్నె వరణ్, జీజేవై సేవా సమితి ప్రెసిడెంట్ కలకొండ శీను, ఫిరోజ్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తూరి వెంకటయ్య గౌడ్, ఫిరోజ్ నగర్ ఉప సర్పంచ్ బైరవకొండ మల్లేష్, యాతం జంగయ్య, కలకొండ అంజయ్య, గోసుల శంకర్, వరికుప్పల గోవర్ధన్, డేరంగుల కృష్ణ, వరికుప్పల గణేష్, కలకొండ బుచ్చయ్య, పల్లటి రాములు, కలకొండ మహేందర్, కలకొండ సురేష్, యాతం యాదయ్య, ఫిరోజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయభేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలి

కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భారత్

నవతెలంగాణ-షాబాద్



కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చేవెళ్ల నియోజక వర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న విజయభేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీమ్ భారత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ తదితరులు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ చేవెళ్లలో శనివారం సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్ర ఉంటుందని, ఈ యాత్రలో ముఖ్య అతిథులుగా కర్నాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షుడు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ విజయభేరి బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు నియోజక వర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, కిషోర్ నాయక్, గౌరీశ్వర్, మల్లేష్, అత్తర్ పాషా, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య అశోక్, పెంటారెడ్డి, సుభాష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రషీద్ పటేల్, రవియాదవ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, మాజీ సర్పంచ్లు సత్యం, బుచ్చయ్య, చెన్నయ్య, నరసింహులు, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అశ్విని, నాయకులు భరత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు తనిఖీలో రూ.10 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ వద్ద శుక్రవారం ఎస్ వోటీ పోలీసులు వాహనాలను తనీఖీ చేస్తుండగా నాగర్‌గూడ నుంచి శంషాబాద్ వైపు వెళ్లుతున్న టాటా ఎసీ వాహనంలో శంకర్ వద్ద రూ. 6 లక్షలు, కారులో వెళ్లుతున్న అభిషేక్ వద్ద రూ. 4లక్షల నగదు లభ్యమైంది. సరియైన ఆధారాలు చూపకపోవడంతో నగదును పోలీసులు సీజ్ చేశారు.

చేవెళ్ల ఎమ్మెల్యేగా భీంభరత్ గెలవడం ఖాయం

నవతెలంగాణ-చేవెళ్ల



చేవెళ్ల గడ్డపై ఎమ్మెల్యేగా భీం భరత్ గెలంపొందడం ఖాయమని కాంగ్రెస్ మైనార్టీ సెల్ చేవెళ్ల మండల అధ్యక్షులు మహమ్మద్ వాజీద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాటా ్లడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ భూములను అమ్ముకుని కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య తన సొంత కుటుంబంలోనే నలుగురు పదువులు అనుభవిస్తున్నారన్నారనీ, ఆ కుటుంబ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు. 111 జీవో ఎత్తివేస్తామని చేవెళ్ల ప్రాంత ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. అదేవిధంగా గతంలో టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి మారి, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన, బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే రత్నంను చేవెళ్ల ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. పూటకో పార్టీ మార్చి, బీజేపీ నుంచి పోటీ చేస్తే, డిపాజిట్ కూడా రాదని విమర్శించారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారేంటి పథకాలే భీమ్ భరత్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండలంలోని పడమటితండా గ్రామ పంచాయతీకి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నాయకులను, కాంగ్రెస్ నాయకులు ముత్యాలమ్మ గుడికి చందా ఇప్పిస్తామని, కానీ కాంగ్రెస్ కడువా కప్పుకోవాలని మభ్య పెడితే, అవగాహన లేక ఆ పార్టీలోకి చేరామన్నారు. కానీ ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వాచారు. పార్టీలో చేరిన వారి లో జేసీబీ రాము, చందు నాయక్, లోక్య నాయక్, డాక్య నాయక్, వెంకటేష్, ఛత్రపతి, అశోక్, కిషన్, హన్మంత్, గంస్య, చంద్రు, డాక్య, రాములు, చంద్రు, శ్రీను, రవి, కుబ్య, బాసు, సోమ్లా, శంకర్, దశ్ర, నాయకులు పడమటితండా బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు హన్మంత్ నాయక్, రవినాయక్, నాయకులు పాల్గొన్నారు.

రజకులంతా ఏకతాటపైకి రావాలి

నవతెలంగాణ-తలకొండపల్లి



రజకులంతా ఏకతాటిపైకి రావాలని రజక సంఘం మండలాధ్యక్షులు కల్వకోల్ యాదగిరి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య వచ్చిన కాలం నుంచి రజకులకు ఏ పార్టీ సహకరించిందో, ఆ నాయకుడికే మద్దతు తెలియ జేస్తామన్నారు. రజకులను ఓటు బ్యాంక్‌గా ఆయా పార్టీలు వాడుకుంటున్నాయని విమర్శించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి తమ అభివృద్ధికి సహకరించలేదన్నారు. ఈ విషయంపై సుదీర్ఘ చర్చలు జరిపి తమ అభివృద్ధికి సహకరికరిస్తే, వారికే మద్దతు ఉంటుందన్నారు. కల్వకుర్తి గడ్డపై గెలిచే నాయకుని గెలుపు ఓటముల్లో కీలక పాత్ర పోషించేది రజకులేనని తెలిపారు.

మూడోసారి బీఆర్ఎస్‌దే అధికారం



- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- కందుకూరులో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి

నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయం ఆ పార్టీ మండల అధ్యక్షులు వన్నె జయేందర్ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో బోగస్ హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్, బీజేపీలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. కాంగ్రెస్, బీజేపీల మాయమాటలను నమ్మితే మళ్లీ గోసపడుడేనని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ చేసేదే చెప్తారని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా చెప్పింది తప్పకుండా చేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల బోగస్ హామీలిచ్చి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని, వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమీ ఇవ్వలేదనీ, ఆ రాష్ట్రాల ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ తెలంగాణలో హామీలు అమలు కానీ హామీలను ఇస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీఆర్ఎర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్న ధ్యేయంతో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సీఎం కేసీఆర్ అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పింఛన్లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలు సంక్షేమ పాలనకు అద్దం పడుతున్నాయన్నారు.. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాయంలో బడుగు బలహీన వర్గాల వారికి పెద్దపీట వేశారని అన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోనికి తీసుకురావడానికి కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేయాలని కోరారు. అప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, కందుకూరు సహకార సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, నాయకులు లక్ష్మీనరసింహారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, ఎంపీటీసీలు రాజశేఖర్ రెడ్డి, తాంద్ర ఇందిరమ్మ దేవేందర్, మేఘనాథ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, నాయకులు ముద్ద పవన్, అమరేందర్ రెడ్డి, చిర్ర సాయిలు, కొలను విగ్నేశ్వర్‌రెడ్డి, జీ.సోమయ్య, తాళ్ల కార్తీక్ రెడ్డి, బొక్క దీక్షిత్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, రామకృష్ణ, దామోదర్ గౌడ్, బి.వెంకటేష్, జి. సామయ్య, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చేవెళ్ల అభివృద్ధే నా లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల అభివృద్ధే తన లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. శుక్రవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్ లో బీజేపీ నాయకులు స్వాగతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.తనపై నమ్మకతో నా వెంట నడుస్తున్న ప్రతి కార్యకర్తాకు అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. తాను టీడీపీలో ఉన్నప్పుడు నాపై కోడిగుడ్లతో దాడి చేసినా పార్టీ మాత్రం వీడలేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీనిచ్చినప్పటికీ తనకు నచ్చలేదన్నారు. నాలుగేండ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నా, తాను ఏం మాట్లడలేక బీఆర్ఎస్‌లోనే కొనసాగానని, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన తాను నిశ్శబ్దంగా ఉన్నానని చెప్పారు. ఇదే స్టేజీపై తనను పైకి ఆహ్వానించకుండా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ రంజిత్ రెడ్డి వరంగల్ నుంచి వచ్చి, యాదయ్య, వికారాబాద్ నుంచి వచ్చి చేవెళ్లలో రాజకీయం చెస్తూ.. ఇక్కడి ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబంలో నలుగురు పదవులు అనుభవిస్తున్నారని, చేవెళ్ల నియోజకవర్గంలో కూడా యాదయ్య కుటుంబంలో నుంచి నలుగురు పదవులు అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాకు నలుగురు పిల్లలు ఉన్నారని వారందరూ డాక్టర్లేనని, ఏ ఒక్కరోజు కూడా ఎక్కడ భూ వ్యాపారం చేయలేదని, ఎవరిని మోసం చేయలేదని స్పష్టం చేశారు.తన వెనుక ఉన్న కార్యకర్తలకు మీకు ఎన్ని డబ్బులు కావాలో.. ఇస్తాం.. మా వెంట రండని యాదయ్య కుమారుడు ఊరూరా తిరుగుతున్నారని తెలిపారు. అయినప్పటికి తన కార్యకర్తలు ఎక్కడ కూడా వెళ్లకుండా తనవెంటే ఉన్నారని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ప్రతి మండలంలో ఇంటర్‌నేషనల్ పాఠశాలతో పాటూ, ఆస్పత్రులను నిర్మిస్తామని హామీనిచ్చారు. నవాబ్‌పేటలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఉపేందర్ రెడ్డిపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు పాండు రంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిరణ్, రాములు గౌడ్, సురేష్, నరేందర్ రెడ్డి, నర్సింలు, జ్ఞానేశ్వర్, రమేష్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి 23వ తేదీ వరకూ జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణా టీకాలు

- రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

జీవన వ్యాపించు పారుడు వ్యాధి (పిపిఆర్) నివారణ కోసం ముందస్తుగా ఈనెల 30 నుంచి 23వ తేదీ వరకూ గాలికుంటు వ్యాధి నివారణా టీకాలను వేస్తున్నట్టు రేగడి దోస్వాడ పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మేకలకు, గొర్రెలకు పారుడు వ్యాధి సోకితే జీవాలు పుర్ర్ కొట్టడం, మూతులకు పుండ్లు ఏర్పడి జ్వరం వచ్చి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా టీకాలు ఇస్తుందన్నారు. టీకాలు వేయించిన తర్వాత జీవాలకు మూడేండ్ల వరకూ ఈ వ్యాధి వ్యాపించకుండా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ఖర్చుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పారదర్శకంగా ఉండేందుకు, టీకా వేసిన ప్రతి గొర్రె, మేకలకు ట్యాగ్ వేసి, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జీవాలు పెంచుతున్న రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థుల 'అల్పాహారం'నకు డబ్బులు కేటాయించాలి



కందుకూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ సంఘం నాయకులు

- మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రస్తుత రేట్లు చెల్లించాలి
- అల్పాహారం డబ్బులు సరిపోవు
- సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాలరాజు
- కందుకూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-కందుకూరు

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించగా నవంబర్ ఒకటవ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహారం అందించాలి. కానీ ఈ 'అల్పాహారం'నకు సరిపడా బడ్జెట్ కేటాయించలేదని విద్యార్థులకు అల్పాహారం ఏలా వడ్డిస్తామని సీఐటీయూ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందర ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడానికి సరైన బడ్జెట్ కేటాయించకుండా కార్మికులతో వెట్టి చేయించుకునే విధంగా ఉందన్నారు. నవంబర్ నెల ఒకటో తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించాలని దాంట్లో భాగంగా విద్యార్థులకు ఇడ్లీ, పూరి, బొంబాయి రవ్వతో ,ఉప్మా, కిచిడి, దానికి సంబంధించిన చట్నీలు తయారుచేసి విద్యార్థులకు వడ్డించాలని ప్రభుత్వం జీవోను జారీ చేసిందన్నారు. కానీ ఈ పథకానికి సంబంధించిన డబ్బులు ఇవ్వడంలో మాత్రం మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఉందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు సరైన బడ్జెట్ కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, కిషన్ జి అండాలు, సుజాత, విజయ, శంకరమ్మ, శైలజ, విజయలక్ష్మి ,పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-యాచారం



మండల పరిధిలోని నందివనపర్తికి చెందిన కందుకూరి ప్రవీణ్ కుమార్‌కు మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ రూ.10వేల ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ఆయన చిన్న కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాజు నాయక్ అనా రోగ్యంతో బాధపడుతున్న శ్రీవర్ధన్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ ఆపద సమయంలో పేద కుటుంబాలకు అండగా ఉంటానని భరోసానిచ్చినట్టు తెలిపారు. పేదవారిని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వికారాబాద్
శనివారం | అక్టోబర్ 28 2023 | www.navatelangana.com

సర్పంచుల సంఘం అధ్యక్షుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆనంద్ పరామర్శ



నవతెలంగాణ-మర్పల్లి

మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు బిల్కల్ సర్పంచ్ పడమటి శ్రీనివాస్ తండ్రి కృష్ణ పటేల్ గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి కృష్ణ పటేల్ చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను వివరిస్తున్న నాయకులు



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంతో పాటు పట్లూర్, కొత్లపురం తదితర గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 పథకాలను ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పథకాల పట్ల ప్రజలు ఆసక్తి చూపుతున్నారని నాయకులు తెలిపారు.

ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి



- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-పరిగి

ఎన్నికలకు ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించే సాధారణ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో చేపడుతున్న ఏర్పాట్లను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డీఓ విజయకుమారిలతో కలిసి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టాయిలెట్స్ సౌకర్యాలతో పాటు, నీటి సరఫరాకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి, పోలింగ్ ఏజెంట్లకు వాహనాల పార్కింగ్ స్థలాన్ని గుర్తించి భారీకేట్స్ ఏర్పాట్లకు ముందస్తు ప్రణాళికలు చేపట్టుకోవాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేసేందుకు వీలుగా అన్ని సౌకర్యాలతో కూడిన మీడియా కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

అనంతరం పరిగిలోని మినీ స్టేడియంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూములను కలెక్టర్ సందర్శించి అక్కడ విధులు నిర్వహించే సిబ్బందికి సమకూర్చే సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిగి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంసిసి కంట్రోల్ రూమ్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్, ఎంసి ఎంసి కమిటీలు నిర్వహిస్తున్న పనుల తీరుపై కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ దిన పత్రికల్లో వస్తున్న ఎన్నికల వార్తలను, అడ్వర్టైజ్మెం ట్స్, పేపర్ క్లిప్పింగులను, రిజిస్టర్లలో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ఏర్పాటలో భాగంగా పరిగిలో ఏర్పాటు చేసిన నాలుగో కౌంటింగ్ హాల్లు హల్లు, ఆర్వోస్‌తో కలిసి పరిశీలించామని తెలిపారు. రాజకీయ పార్టీల సహకారంతో మాడల్ కోడ్‌కు సంబంధించిన సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటూ ముందుకు పోతున్నామని తెలిపారు. ఓటర్ లిస్ట్‌కు సంబంధించి అప్డేట్ పూర్తి అయిందని, అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 4 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ఈవీఎంలు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచామని తెలిపారు. మెటీరి యల్ 80 శాతం అందిందన్నారు. వచ్చేవారం నుండి పోలింగ్ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తున్నామని తెలిపారు. నవంబర్ 3న ఆర్వోస్ నోటిఫికేషన్ ఇస్తారని, ఆరోజు నుండే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని దానికి సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఎవరూ రూ.50 వేలకు మంచి డబ్బులను తీసుకువెళ్లకూడదని సూచిం చారు. ఎక్కువ డబ్బులు తీసుకువెళ్తే దానికి సంబంధించిన ఆధారాలు చూపిస్తే విడిచిపెడతారన్నారు. ఒకవేళ అక్కడ ఆధారాలు లేకుంటే తర్వాత రోజు డిస్టిక్ రిలయన్స్ సెల్‌లో ఆధారాలు చూపి డబ్బులు తీసుకోవచ్చన్నారు.



గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత నాది



- ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

నవతెలంగాణ-మర్పల్లి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించే బాధ్యత మీది గ్రామాలను అభివద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు, మండలంలోని కల్కోడ, షాపూర్ తండా, దామస్తపూర్, దామస్తాపూర్ తండా, భూచన్పల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం కేసీఆర్‌కు మూడో సారి సీఎంను చేద్దామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దు



- సీఐ రామకృష్ణ

నవతెలంగాణ-ధారూరు

మండల కేంద్రంలో నాగసమందర్ గ్రామాల్లో డీఎస్పీకే నర్సింలు ఆధ్వర్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు కేంద్ర పారా మిలిటరీ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ రామకృష్ణ మాట్లాడుతూ..ఎన్నికల వేల ప్రజలు భయభ్రాంతులకు తన ఓటు హక్కును స్వచ్ఛందంగా ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు లొంగకుండా అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ కుమార్ కోటపల్లి ఎస్సై స్రవంతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు

- డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి
- రూ.5 లక్షల నగదుతో పట్టుబడిన కాంగ్రెస్ నాయకుడు డాక్యనాయక్
- డాక్యనాయక్ పై కేసు నమోదు చేసిన పోలీసులు



నవతెలంగాణ-కొడంగల్

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇతర పార్టీల నేతలను ప్రలోభ పెట్టేం దుకు రూ.5 లక్షల నగదుతో పట్టుబడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి కార్‌ను సీజ్ చేసినట్లు పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి తెలిపారు. కొడంగల్‌లోని పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాములతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొంరస్‌పేట్ మండలం, వడిచెర్ల గ్రామగేట్ దగ్గర పోలీస్ బృందం తనిఖీలు నిర్వహించగా ఎన్నిమీది తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు డాక్యానాయక్ బీఆర్ఎస్ నాయకులను ప్రలోభ పెట్టేందుకు రూ. 5 లక్షల నగదును తీసుకెళ్తున్నాడని ఫ్లైయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొంరస్‌పేట్ ఎస్సై శంకర్ తన సిబ్బందితో వడిచెర్ల గ్రామగేట్ దగ్గర తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ తన కారులో రూ.5 లక్షల నగదును తీసుకె ళ్లున్న డాక్యనాయక్‌ను పట్టుకొని ఎంసీసీ చట్ట ప్రకారం అరెస్ట్ చేసి నగదు, కారు ను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి





- ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి అని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం బహర్‌పేట్ హనుమాన్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. 1 కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయని ప్రతి గడపకూ ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించండి

- కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల పక్షపాతి
- మాజీ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి
- ఎంకేపల్లిలో మాజీ సర్పంచ్ రాములు పాటు 165 మంది కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-పూడూర్

అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎంకెపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర మించిన కాంగ్రెస్‌ను ప్రజలు దీవించాలన్నారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ ప్రజలకు వడగబెట్టిందేమీ లేదన్నారు. పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంలో పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు లాభ పొందారు కానీ పేద ప్రజలకు ఎక్కడా న్యాయం జరగలేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వేల కోట్లు దండుకున్నారని ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దండుకున్నారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మాజీ సర్పంచ్ జె రాములు సహా 160 మంది కార్యకర్తలు డీసీసీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి, నాయకులు కడుమూరు ఆనందం, రఘునాథ్‌రెడ్డి అజీమ్ పటేల్ కండ్లపల్లి శ్రీనివాస్, పెంటయ్య, నర్సిములు, భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి, బద్దురి వెంకటేశ్వర్‌రెడ్డి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి సయ్యద్ మున్నీరు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మున్నీరు బీఆర్ఎస్‌ను వీడి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఎనుముల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ మున్నీరును పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లోకి సయ్యద్ మునీర్‌తో పాటు తన తండ్రి అబ్దుల్ మన్నన్ ఖాద్రి, తన అనుచరులతో కలిసి పార్టీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో సరైన గౌరవం లేకపోవడంతో బీఆర్ఎస్‌ను వీడుతున్నట్లు తెలిపారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల పరిధిలోని శనివారం కంకణాలపల్లి మాల్చెట్టిపల్లి తండా, కరీంపూర్, నాసన్‌పల్లి, నాసన్‌పల్లి తండా, మోత్కుపల్లి, బార్వాద్ తండా, మద్గుల్ తండా, గ్రామాల్లో ఉదయం 6:30 నుండి వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుందర అనిల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

దిర్సంపల్లి అంబేద్కర్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామ నూతన కమిటీనీ ఎన్నుకొన్నారు. కమిటీ కన్వీనర్‌గా పి,హనుమంతు, అధ్యక్షులు ఎం, అంజి, ఉపాధ్యక్షులు ఎం, శ్రీను, ప్రధాన కార్యదర్శి డి,బాలకృష్ణ, ఉప కార్యదర్శి జోగు. వెంకటయ్య, ట్రెజరర్ బి,పాండు, సాంస్కృతిక కార్యదర్శి పి, స్వామి, ప్రచార కార్యదర్శి ఎం, బందేయ్య క్రీడాకార్యదర్శి జి,తిరుమలేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం, మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం.శ్రీశైలం, పి.శివకుమార్, ఆర్.వేణుగోపాల్, బి.యాదయ్య, జి.రమేష్, పి సత్యం, ఏం.రవి, సలహాదారులు జి,విజయేందర్ కే, మొ గులయ్య పి, వెంకటయ్య కే,కాసిం జి, నర్సింలు కే, నర్సింలు బి, బాబు కే, శ్రీను టి, శ్రీను నర్సింలు ఎన్నుకొన్నారు.

'బీఆర్ఎస్ ప్రభంజనంలో ప్రతిపక్షం కొట్టుకుపోవడం ఖాయం'



నవతెలంగాణ-మర్పల్లి

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనంలో ప్రతిపక్ష పార్టీలు కొట్టుకుపోవడం ఖాయమని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. మండలంలోని పంచలింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశం, సీనియర్ నాయకులు భాగయ్య, మహేష్ వారి అనుచరులు ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే బీఆర్ఎస్ ప్రభంజనంలో ప్రతిపక్ష పార్టీలు గల్లంతు కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలి

- నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచాలి
- ఆర్డీవో శ్రీనివాసరావు

నవతెలంగాణ-తాండూరు రూరల్

బార్డర్ చెక్‌పోస్టులో వద్ద ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేసి నిరంతరం ప్రత్యేకంగా ఉంచాలని. తాండూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆర్డీవో శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తాండూరు మండలం కొత్లాపూర్ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను తాండూర్ తహసీల్దార్ తారాసింగ్‌తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు. రూ.50 వేల కంటే. ఎక్కువ నగదు ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు లేనట్లయితే వెంటనే వాటిని సీజ్ చేసి జిల్లా అధికారులకు సమాచారం అందించాలన్నారు. బార్డర్‌లో కర్ణాటక తెలంగాణ పోలీసులు సమన్వయ కృషితో బాధ్యతలు నిర్వహించి ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



మండల కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ పవన్ కుమార్ రెడ్డి తల్లి బిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసు కొన్న పరిగి నియోజకవర్గ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, బిచ్చమ్మ మృతదేహానికి నివాళిఅర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో దోమ సర్పంచ్ కే. రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ

ప్రలోభాలతో నరేందర్ రెడ్డి గెలుపును ఆపలేరు

- కొడంగల్‌లో ప్రలోభాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం
- మంత్రి మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

కాంగ్రెస్ నాయకులు నాయకులను, ప్రజా ప్రతినిధులను రకరకాల ప్రలోభాలకులోను చేసి కాంగ్రెస్‌లోకి తీసుకు వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎన్ని చేసినా నరేందర్‌రెడ్డి గెలుపును ఆపలేరని మంత్రి మహేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లోని మంజునాథ ఫంక్షన్‌హాల్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి 5 ఏండ్ల కాలంలో ప్రతి గ్రామాన్ని ప్రతి తండాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసి గెలిచిందని కొడంగల్‌లో కర్ణాటక రైతులు వచ్చి కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోవద్దని చెప్పారన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. కొడంగల్‌లో ప్రలోభాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రజలను, ప్రజా ప్రతినిధులను ప్రలోభపెట్టి భయ భ్రాంతులకు గురి చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఎన్నికల్లో డబ్బుతోకొనాలని చూసే కాంగ్రెస్ నేతలను ప్రజలు నమ్మరన్నారు. గతంలో 2 పర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన అభివృద్ధి చేయకపోను ప్రజలు నమ్మలేని పరిస్థితుల్లో ఓటమి భయంతో ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, దేశ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేసి బీఆర్ఎస్ సత్తా చాటాలి

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో తాండూరు యువత
- తాండూరు నియోజకవర్గ తమ్ముళ్లే నా బలం, బలగం
- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

అసెంబ్లీ ఎన్నికల్లో సైనికుల పనిచేసి బీఆర్ఎస్ సత్తా చాటాలని తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గ యూత్ లీడర్ల ఎమ్మెల్యే సమావేశం అవగా రాముడికి హనుమంతుడు తోడైతే రోహితన్నను మేము భుజాలు ఎత్తుకుని రెండోసారి గెలిపించుకుటామని యువత అన్నారు. రోహితన్న వెంటే మేము సైతం అంటూ నాకు మద్దతు తెలుపుతున్న నియోజకవర్గ యూత్ లీడర్లందరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ..తాండూరు చరిత్రలో ఎవ్వరూచేయలేని అభివృద్ధిని చేసి చూపించానని.. వేల కోట్ల నిధులతో తాండూరు పట్టణంతో పాటు ప్రతీ పల్లె రూపురేఖలు మార్చానని చెప్పారు. మరొక్కసారి మీ అందరి సపోర్ట్‌తో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనతో విసిగిన ప్రజలు



- మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన యాపాజీ గూడా బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పరిగి

బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ నివాసంలో యాబాజిగూడ గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు యాబాజిగూడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి రామ్మోహన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కొత్త మానిఫెస్టో తీసుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరిన వారు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ఎం. కిష్టయ్య, గోపాల్, ఎం యాదయ్య, ఎం. శంకరయ్య, యం. రాములు, గోపాల్, ఎం.యాదయ్య, ఎం.వెంకటయ్య, కే.నర్సింలు, ఆర్. శేఖర్, ఏ.కుమార్, ఎం.నర్సింలు, కే.ప్రభాకర్, ఎం. కిష్టయ్య, కే.వెంకటయ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తాండూరు నియోజకవర్గ అభ్యర్థిగా బుయ్యని మనోహర్ రెడ్డి



- రెండవ లిస్టులో తాండూరు పేరు ఖరారు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా బియ్యని మనోహర్ రెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించింది. రెండవ లిస్టులో తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ బుయ్యని మనోహర్‌రెడ్డికి కేటాయి స్తున్నట్లు ప్రకటించడంతో తాండూరులో మనోహర్ రెడ్డి గ్రూపులో ఉత్సాహం మరింత పెరిగింది. ఇదివ రకు తాండూరు నియోజకవర్గం టికెట్టు కోసం పోటీలో ఉన్న కేఎల్ఆర్ తప్పుకోవడంతో పార్టీ అధిష్టానం బుయ్యని మనోహర్ రెడ్డికి ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇదివరకే తాం డూరు నియోజకవర్గంలో మనోహర్ రెడ్డి తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. నియోజకవర్గంలో వివిధ కార్యక్ర మాలతో ముందుకు పోతున్నారు.

రోహిత్ రెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల కేంద్రంలో తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోట్ పల్లి బీఆర్ఎస్ నాయకులంతా కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారని నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలను రోహిత్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారని తెలిపారు. మత్స్యశాఖ అధ్యక్షుడు రావిరాల ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, సీనియర్ నాయకులు పతం గిపాండు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చింతగట్టు తండా గిరిజన నాయకులు



నవతెలంగాణ-కొత్తూరు

మండలంలోని చింతగట్టు తాండా బీఆర్ఎస్ గిరిజన కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ మండలా ధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు యెల్లారం శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుమారు 37 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని విమర్శించారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమి లేదని అన్నారు. కార్యక్రమంలో శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పండుగలను ప్రశాంతంగా జరపాలి'



నవతెలంగాణ-గండిపేట్

కులమతాలకతీతంగా పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఖానాపూర్ మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సింహా అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామంలో ముస్లీం సోదరులు నిర్వహించిన ఉరుసు వేడుకలకు ముఖ్యులుగా పాల్గొన్నారు. గ్రామంలోని దర్గా వద్ద దటీలు, పూలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా వద్ద ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వారికి శాలువతో ముస్లీం పెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో ముస్లీం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వొద్దు..అభివృద్ధి ఆగొద్దు

- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్
- ఇన్ముల్ నర్వలో ఎన్నికల ప్రచారం
- హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ





నవతెలంగాణ-కొత్తూరు

అభివృద్ధే ఊపిరిగా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మరోసారి పట్టం కడితే మరింత అభివృద్ధి సాధ్యమని, ఒక్క ఛాన్స్ కోసం వచ్చే వారి మాటలు విని మోసపోతే అభివృద్ధి సాధ్యం కాదని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పార్టీ కార్యాలయం నుంచి గ్రామంలోని ప్రధాన చౌరస్తా వరకు రాలి నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్దాపూర్ సర్పంచ్ వడ్డే తులసమ్మ బాలయ్య తయారు చేయించిన ఎన్నికల గీతాల సీడిని రవీందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెండా ఊపి కారు ర్యాలీని ప్రారంభించారు. ఎన్నికల ప్రచార ర్యాలీ ఇములనర్వా నుండి ప్రారంభమై వై ఎం తాండ, పులిచెర్ల కుంట తండా, చింతగట్టు తాండ, సిద్దాపూర్, ఎస్ బి పల్లి, కొడి చెర్ల తండా, ఖాజా గూడ తాండ, కొడిచెర్ల మీదుగా పెంజర్ల వరకు కొనసాగింది. గ్రామాలలో ఓటర్లను కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు.

ఊరూరా బిఆర్ఎస్ కు బ్రహ్మరథం

ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రారంభమైన బీఆర్ఎస్ కారు ర్యాలీకి ఊరూరా గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు, యువకులు భారీగా పాల్గొని స్వాగతం పలికారు. గ్రామగ్రామాన జై తెలంగాణ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కసారి అంటూ చెప్పేవారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అవకాశం ఇచ్చి అభివృద్ధిని ఆపుకోవద్దని ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అజయ్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డే బాలయ్య, పెంటనోళ్ల యాదగిరి, మిట్టు నాయక్, గూడూరు సర్పంచ్ సత్తయ్య, కొడి చర్ల ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, ఇముల్ నర్వా పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రషీద్, నాయకులు లింగం నాయక్ గోపాల్, గోపాల్ నాయక్, తస్లీమ్, శ్రీరాములు యాదవ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, దామోదర్ రెడ్డి, కార్యదర్శి బి రాజు, మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, దయ్యాల పాండు, మైసగళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం







- చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

నవతెలంగాణ-చేవెళ్ల

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దమని చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండల పరిధిలోని ఊరేళ్ల, మొండివాగు, దేవునిఎర్రవల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నేతలు 70 ఏండ్లు మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్ప.. ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలు ఇస్తూ మోసగించడమే వారి లక్ష్యం అన్నారు, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్‌కు బాసటగా నిలిచారని రాబోయే ఎన్నికల్లోనూ మరోసారి అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళిత వర్గాల అభ్యున్నతి కోసం దళితబంధు లాంటి పథకం అమలు చేసి అభివృద్ధి పరిచారన్నారు. అధికారం మీద తప్ప కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద గానీ, వ్యవసాయం మీద గానీ ప్రేమ లేదన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునగడం ఖాయమన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శివప్రసాద్, సర్పంచులు నడిమొళ్ల లావణ్యశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, భీమయ్య, జహంగీర్, మాణిక్య రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ బ్యాగరి నర్సింలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కుమార్, చందు, నాగార్జున రెడ్డి, పాండు, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా గెలుపు ఖాయం

- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య



నవతెలంగాణ-మంచాల

ఇబ్రాహీంపట్నం గడ్డపై మరోసారి గులాబీ జెండా గెలుపు ఖాయమని, ఓటర్లు మంచి రెడ్డి కిషన్ రెడ్డి వైపు మొగ్గు చూపనున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 14 ఏండ్ల నుంచి ఇబ్రహీం పట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, అంతేగాక 9 ఏండ్ల కాలంలో సీఎం కేసీఆర్ సహకారంతో కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఇబ్రహీ ంపట్నం నియోజకవర్గం మంచి రెడ్డి అడ్డా అని, నియోజకవర్గ పార్టీ నాయకుల, ప్రజా ప్రతినిధుల, కార్యకర్తల, ప్రజల ఆశీర్వాదంతో నాల్గొవ సారి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

దళితుల భూముల జోలికి వస్తే ఖబర్దార్

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్



నవతెలంగాణ-చేవెళ్ల

దుద్గాగు దళితుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ అని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని దుద్గాగు గ్రామంలో భూ సమస్యపై దళిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. దుద్గావు గ్రామంలో గత మూడు తరాలుగా రైతులు భూములలో కబ్జాలో ఉన్నారని కానీ కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్లు వారిని బెదిరిస్తున్నారని అన్నారు. గత మూడు తరాలుగా రైతులు కబ్జాలో ఉన్న భూములను గత పాలకులు వారికి పట్టాలు ఇవ్వకుండా మోసం చేశారని, కాబట్టి రైతులకు పట్టాలి ఇచ్చేంతవరకు సీపీఐ(ఎం) ఎర్రజెండా వారికి అండగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా దళితులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని అన్నారు. రైతులకు పట్టాలు వచ్చేంత వరకు పోరాటం చేయాలని వారికి సీపీఐ(ఎం) అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్ అల్లి దేవేందర్, తలారం గ్రామ సర్పంచ్ సురేందర్, గ్రామ కార్యదర్శి నరసింహ, రైతు సంఘం నాయకులు శ్రీనివాస్, పెంటయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పాషా, నరహరిల పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం



నవతెలంగాణ-యాచారం

కామ్రేడ్ పాషా, నరహరిల పోరాట స్ఫూర్తి యువతకు ఎంతో ఆదర్శమని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని చింతపట్లలో కామ్రేడ్ పాషా, నరహరిల 34వ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి సీపీఐ(ఎం) నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల పోరాట ఫలితంగానే ఎంతోమంది నిరుపేదలకు భూమి దక్కిందని గుర్తు చేశారు. దున్నేవాడికే భూమి కావాలని, వెట్టిచాకిరి నశించాలని, భూస్వామ్య దోపిడీ వ్యవస్థ పోవాలని వీరులు ఎర్రజెండా నాయకత్వాన పోరాటం చేశారని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు వేలకొద్ది ఎకరాల భూమిని ఎర్రజెండా పంచి ఇచ్చిందని చెప్పారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రభుత్వాలు పేదలపై మోయలేని భారాలు పన్నుల రూపంలో మోపాయని విమర్శించారు. జరగబోయే ఎన్నికల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అచ్చన నరసింహ, పి సత్యం, గ్రామ శాఖ కార్యదర్శి ఎం రమేష్, సభ్యులు గిరి కాంత్, గణేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సమిష్టిగా పనిచేయాలి

మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా



నవతెలంగాణ-గండిపేట్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని గండిపేట్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా పిలుపునిచ్చారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యులుగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌ను ఖతం చేయాలన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. గులాబి జెండాను గెలిపించుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంల్లో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, నార్సింగి వైస్ ఛైర్మెన్ వేంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ పత్తి ప్రవీన్‌కుమార్, మహిళలు ప్రియాదర్శినీ, జయమ్మ, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్యార్మీషరీఫ్ పండుగ వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ పట్టణానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు గౌస్ మైనొద్దీన్ నివాసంలో శుక్రవారం గ్యార్మీషరీఫ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం మహబూబ్ సుభాని దర్గాహ్ వద్ద నిర్వహించిన కొత్తకోట మతగురవులు హజ్రత్ పీర్ ముర్షద్ ఆబిద్ హుసేన్ సహేబ్ ఖాద్రీ హాజరై గౌస్ మైనొద్దీన్ కుటుంబ సభ్యులతో పాటు ముస్లిం సోదరులతో కలిసి దర్గాహ్ లో ప్రత్యేక ఫాతెహాలు, దువా, సలామ్ నిర్వహించి దర్గాహ్‌లో గ్యార్మీషరీఫ్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో గౌస్ మైనొద్దీన్, ఖాదర్ ఖాద్రీ, మహమ్మద్ మాసూమ్, యం.ఏ.ఖలీల్, సయ్యద్ ఖలీల్, ఖాదర్, అలిబేగ్, పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో

నవతెలంగాణ-శంకర్పల్లి

బైకును ఆటో ఢీకొట్టడంతో భార్యాభర్తలకు పిల్లలకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం సాయంత్రం ఫతేపురం చౌరస్తా వద్ద జరిగింది. శంకరపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి, అనిత(30) దంపతులు పిల్లలు కలిసి హైదరాబాదులో నివాసం ఉంటున్నారు. గోపాల్ రెడ్డి హైదరాబాదులో పని చేస్తున్నాడు. గురువారం ఉదయం భార్యా పిల్లలతో కలిసి శంకర్ పల్లికి వచ్చి, తిరిగి సాయంత్రం హైదరాబాద్‌కు కుటుంబంతో కలిసి వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఆటో ఢీకొట్టింది. ముగ్గురు కిందపడిపోగా, ముగ్గురిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ అనిత మృతిచెందింది.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు బడ్జెట్ కేటాయించాలి

- జిల్లా విద్యాధికారికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన అల్పాహారానికి బడ్జెట్ కేటాయించకుండా కార్మికులను నిలువునా ముంచుతుందని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి స్వప్న ఆందోళన వ్యక్తం చేశారు. అల్పాహారానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించాలని నిర్ణయించిందన్నారు. విద్యార్థులకు ఇడ్లీ, పూరి, బొంబాయి, రవ్వతో ఉప్మా, కిచిడి వడ్డించాలని ప్రభుత్వం జీవోను జారీ చేసిందని చెప్పారు. కానీ దానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయిం చలేదన్నారు. దాంతో మధ్యాహ్న భోజన కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రభుత్వ నిర్ణయం ఉందన్నారు. ఒక విద్యార్థికి 8 రూపాయల 50 పైసల నుండి పది రూపాయల యాభై పైసలు చెల్లించి పూరీలు, ఇడ్లీలు పెట్టాలని నిర్ణయించడం ఏమిటిని ప్రశ్నించారు. ఒక వ్యక్తి హెూటల్లో గనుక టిఫిన్ చేస్తే రూ.30 నుండి రూ.40 చెల్లిస్తున్నారని చెప్పారు. కానీ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రూ.8 ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పని భారం పెరగడమే కాకుండా, అదనంగా అప్పులు చేసి వడ్డించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చింతపట్ల ఎల్లేశ, పోచమోని కృష్ణ. మధ్యాహ్న భోజన కార్మిక నాయకురాలు చింతకింద సరిత, ప్రేమలత, లావణ్య అలివేలు.తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరులో రూ. 7లక్షలు, తాండూరులో రూ.2 లక్షల 50 వేలు పట్టివేత

- స్కూటీ లో తీసుకెళ్తుండగా సీజ్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-కొత్తూరు/తాండూరు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు చేపట్టిన తనిఖీల్లో కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం భారీగా నగదు పట్టుబడింది. సీఐ శంకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు మున్సిపాలిటీలో మధ్యాహ్నం వాహన తనిఖీలు చేపట్టగా జహంగీర్ పీర్ దర్గా వైపు అనుమానాస్పదంగా స్కూటీపై వెళ్తున్న శ్రీనివాస శాస్త్రి అనే వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా రూ. 7 లక్షలు పట్టుబడ్డాయి. నగదుకు సరైన పత్రాలు లేకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

తాండూరులో రూ.2 లక్షల 50 వేలు పట్టివేత

ఎన్నికల కోడ్‌ను అందరూ పాటించాలని తాండూరు పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. తాండూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం జరిగిన తనిఖీల్లో మధ్యాహ్నం 12 గంటలకు ఇందిరా చౌక్‌లోని శ్రీనివాస్ అనే వ్యక్తి దగ్గర రూ.2 లక్షల 50 వేలను తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. డబ్బులకు సరైన ఆధారాలు లేకపోవడంతో డబ్బును స్వాధీనం చేసుకున్నారు.



హస్తం అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

- రెండో జాబితాలో చోటు
- ఇబ్రహీంపట్నం మల్ రెడ్డి వర్గీల ఆనంద హేలా
- అసెంబ్లీ బరిలో నాలుగోసారి
- 2009 ఎన్నికల్లో ఇ.పట్నంలో టీడీపీ చేతిలో ఓటమి
- 2014లో మహేశ్వరంలోనూ తప్పని ఓటమి
- 2018లో కాంగ్రెస్, టీడీపీకి రెబల్‌గా బీఎస్పీ నుంచి పోటీ చేసినా తప్పని ఓటమి
- 2023లో హస్తం గుర్తుపై బరిలోకి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు సమసి పోలేదు. ఇంకా ఎవరికి వారే యమునా తీరే అన్న రీతిలో కొనసాగుతోంది. ఎవరికి వారు టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. మల్రి నిరంజన్ రెడ్డి, దండెం రాంరెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, కొత్త కురుమ శివకుమార్, ఆయన సతీమణి కొత్త కురుమ మంగ తదితరులు టికెట్ వేటలో పడ్డారు. చివరివరకూ తమకే టిక్కెట్ వస్తుందని డంక బజాయించారు. చివరకు రెండో జాబితాను అధిష్టానం శుక్రవారం సాయంత్రం ప్రకటించడం.. ఆ జాబితాలో ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి వైపే అధిష్టానం మొగ్గు చూపింది. దీంతో ఇన్నాళ్ల ఉత్కంఠతకు తెరపడింది.

అసమ్మతి సమసిపోయేనా?



ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి సమసిపోయేనా అన్న చర్చ ముందుకు వస్తోంది. ఒకరికి టికెట్ వస్తే మరోకరు రెబల్‌గా పోటీ చేసే ఆనవాయితీ ఆ పార్టీకే దక్కుతుంది. ఈ తరుణంలో చివరి కంట అభ్యర్థిత్వం కోసం ఆశపడిన మల్రి నిరంజన్ రెడ్డి, దండం రాం రెడ్డి ఏ మేరకు మల్ రెడ్డి రంగారెడ్డికి సహకరిస్తారన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. వారు కాంగ్రెస్ పార్టీ గెలుపునకు పని చేస్తారా లేక రెబల్‌గా పోటీల్లో నిలుస్తారా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే వారు ప్రచార రథాలను సిద్ధం చేసుకుని నియోజకవర్గంలో తిప్పారు.

నాలుగో సారి కలిసివచ్చేనా

మల్ రెడ్డి రంగారెడ్డి నాలుగోసారి పోటీ చేస్తున్నారు. మూడు పర్యాయాలు ఆయన ఓటమిపాలయ్యారు. 2009లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం 2014లో మహేశ్వరం నుంచి తీగల కృష్ణారెడ్డి పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇబ్రహీంపట్నంలో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన క్యామ మల్లేష్ పై ఆయన సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డి రెబల్గా పోటీ చేసి స్వల్ప ఓట్లతోనే కిషన్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా సామ రంగారెడ్డికి అవకాశం కల్పిస్తే మల్ రెడ్డి రంగారెడ్డి రెబల్‌గా బీఎస్పీ ఏనుగు గుర్తుపై పోటీ చేసి మరోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతిలో ఓటమిని చవిచూశారు. ఇక 2023లో జరగనున్న ఎన్నికల్లో నాలుగోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈసారి కూడా ప్రధానంగా మంచి రెడ్డి కిషన్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి మధ్యనే పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఎట్టకేలకు కాంగ్రెస్ రెండవ జాబితా విడుదలైంది. ఇబ్రహీంపట్నం అభ్యర్థి ఖరారయ్యారు. ఇబ్రహీంపట్నం బరిలో నిలిచే హస్తం అభ్యర్థి ఎవరనేదీ తేలిపోయింది. మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి రెండో జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఇక ఇప్పటి వరకు తనకే టికెట్ అని జబ్బలు చరుచుకున్న ఆ పార్టీలోని పలువురు ఆశావాదులకు అధిష్టానం మొండి చేయి చూపింది. దండేం రామిరెడ్డిని పట్టించుకోలేదు. ఆయన కోసం ఉత్తం చరిష్మా పనిచేయలేదు. ఇక మల్రి నిరంజన్ రెడ్డి కోసం విశ్వ ప్రయత్నాలు చేసిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఖాతరు చేయలేదనే చెప్పాలి. ఇప్పటి వరకు మూడుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న మంచి రెడ్డి కిషన్ రెడ్డిని ప్రతిపక్ష కాంగ్రెస్ నుంచి ఢీకొనే అభ్యర్థి ఎవరనేది తేలిపోవడంతో ఎన్నికల యుద్ధరంగం ఆరంభమైంది.

మల్‌రెడ్డి వర్గం సంబురాలు

రెండవ జాబితాలో మల్ రెడ్డి రంగారెడ్డికి టికెట్ ఖరారు కావడంతో ఆయన వర్గీయులు ఇబ్రహీంపట్నంలో సంబురాలు చేసుకున్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్ తెచ్చుకోవడమే మొదటి విజయంగా ఆయన వర్గం భావిస్తోంది. గెలుపు కోసం కృషి చేస్తామని నినాదాలు

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నవంబర్ 30న జరగనున్న శాసనసభ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. పోలీసుల ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎదుట ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్, సబ్



రిజిస్టర్ కార్యాలయం, మంచాల రోడ్డు మీదుగా ఫ్లాగ్ మార్చ్ సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని తెలిపారు. అందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల నియమావళి పట్ల పౌరులకు అవగాహన కల్పించడం కోసం పోలీసు ఫ్లాగ్ మార్చ్, (పోలీసు కవాతు) ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి, బాధ్యతగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి సూచించారు. అలాగే ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడితే ఎంతటి వారి పైనైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి కోరారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలు జిల్లా వ్యాప్తంగా కవాతు నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్ , ఏసిపి కే ఎస్ రావు, సీఐ గోవిందరెడ్డి, అడ్మిన్ ఎస్ఐ మారయ్య, ఎస్ఐ లు రామకృష్ణ, కృష్ణారెడ్డి, మైబెల్లీ, ట్రాఫిక్ సిఐ గురు నాయుడు, ఎస్ ఐ వెంకటయ్య పాల్గొన్నారు.

మంచిరెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయం

- బీఆర్ఎస్ యువ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి
- ఇ.పట్నంలో రెండో రోజు మార్నింగ్ వాక్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

రాష్ట్రంలో కేసీఆర్, ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. తన మార్నింగ్ వాక్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని వెంకటరమణ కాలనీలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి చేసిన ఘనత మంచిరెడ్డి కిషన్ రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మాజీ చైర్మన్ భరత్ కుమార్, కౌన్సిలర్లు సుధాకర్, బాలరాజ్, జగన్, నాయకులు జగదీష్, రవీందర్, కొండ్రు ప్రవీణ్, శంకర్ నాయక్, నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, ముత్యాల చిన్న, జెర్కొని రాజు, జలంధర్, శివ సాయి తదితరులున్నారు.



ఏడేళ్లలో రూ.2931 కోట్లతో అభివృద్ధి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- మరోసారి ఆదరిస్తే సేవకుడిగా ఉంటా
- ఎంకేఆర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ
- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 1068మంది నిరుద్యోగులు
- దండుమైలారంలో ప్రజా ఆశీర్వాద సభ





నవతెలంగాణ-రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏడేళ్లలో రూ.2,931 కోట్లతో అభివృద్ధి పనులను చేసినట్టు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. మరోసారి ఆదరిస్తే సేవకుడిగా ఉంటానన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా తనను ఆదరించిన ప్రజలు ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించానన్నారు. మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలను తీసుకొచ్చి ప్రజాపాలన ప్రజలకు చేరువ చేశామన్నారు. రూ.37 కోట్లతో ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా మార్చడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోనే 33 ప్రధాన రోడ్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. విద్యుత్తు సమస్య పరిష్కారం కోసం 23 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. నియోజకవర్గంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు ఉన్నాయని, అడిగిన వెంటనే నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యలను రూపు మాపేందుకు ఫాక్స్ కాన్ కంపెనీకి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, ఈ కంపెనీతో వచ్చే సంవత్సరం మే, జూన్ నెల నాటికి నిర్మాణం పూర్తి చేసుకొని సుమారు 15 వేల నుంచి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించనున్నాయని వివరించారు. అంతే కాకుండా వివిధ కంపెనీలను కొట్లాడి ఈ ప్రాంతానికి తీసుకువస్తున్నట్టు చెప్పారు. మరోవైపు ప్రభుత్వ నోటికేషన్లకు నిరుద్యోగులను సన్నదం చేసేందుకు ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన 1068మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ రవ-నమోని మల్లీశ్వరి జంగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, యువ నాయకులు జర్కొని రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఓటు..అంజయ్య యాదవ్‌ను గెలిపిస్తాం

బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే శ్రీశైలం





నవతెలంగాణ-షాద్‌నగర్

అభివృద్ధికె పట్టం కడతామని, మరొక్కసారి అంజన్ననే గెలిపిస్తామని బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కంటే శ్రీశైలం అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల, చిల్కమర్రి, చిన్న చిల్కమర్రి, విట్యాల గ్రామాలలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రచారం నిర్వహించారు. చిల్కమర్రి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీశైలం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం మాట్లడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక ప్రతి గ్రామం, ప్రతి పట్టణం అభివృద్ధి చెందిందని, కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని వివరించారు. 65 ఏండ్ల కాలంలో రాష్టంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రజలు ప్రతి పక్షాల మాటలు నమ్మకూడదని, ప్రజల్ని మోసం చేసేందుకే ఎన్ని మాటలు చెప్పిన ఎవ్వరు వినకూడదని వివరించారు. కల్లబొల్లి మాటలకు ప్రజలు మోసపోకూడదని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మరొక్కసారి అంజన్నకే అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి చేసిన పనులను వివరించారు. అభివృద్ధి పనులకు వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బూర్గుల సర్పంచ్ అరుణ శివకుమార్, చిన్న చిల్కమర్రి సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుష్మా రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్, శ్రీశైలం, రవీందర్ రెడ్డి, గురువేందర్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

తాండాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే

జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్

జైపాల్ యాదవ్ ను గెలిపించుకోవాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఆమనగల్

తాండాలను, మారు మూల గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మార్చి వాటిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, మైసిగండి సర్పంచ్ రామావత్ తులసిరామ్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కడ్తాల్ మండలంలోని మైసిగండి, అనుమాస్‌పల్లి, గానుగుమర్ల తాండా తదితర గ్రామాలలో బూత్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ సభ్యులు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరామ్ నాయక్, ఉపసర్పంచ్లు రాజారాం, రమణ, శారదా పాండు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ సేవ్యా నాయక్, నాయకులు హర్యా నాయక్, సక్రీ, నర్సింహ, పాండు నాయక్, మహేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో బీఆర్ఎస్‌దే విజయం

- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కొత్తూరు

షాద్‌నగర్ నియోజకవర్గం ఇప్పటికీ ఎప్పటికీ బీఆర్ఎస్ దేనని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. కొత్తూరు బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కరడుగట్టిన కార్యకర్తలు ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్ విజయదుందుభి మోగిస్తుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీకి కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈటా గణేష్, బీఆర్ఎస్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ చింతకింది రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు కడంపల్లి సదానంద గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఏనుగు జనార్ధన్ రెడ్డి, కమ్మరి జనార్ధన్ చారి, బ్యాగరీ యాదయ్య, గోవింద్ రెడ్డి, మాసుల లక్ష్మయ్య, ప్రభాకర్ రెడ్డి, ఆల్విన్ రెడ్డి, పీర్లగూడెం శంకరయ్య, గండేటి కృష్ణయ్య, చేగురి మాధవరెడ్డి, జోగు బాలరాజ్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ చారి, వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, అనిల్, రవి నాయక్, బండి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకాష్‌గౌడ్ గెలుపునకు సమన్వయంతో కలిసి రావాలి

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను తిరిగి నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, మేయర్ మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు రావాలన్నారు. ఈ సారి తిరిగి ప్రకాష్ గౌడ్‌ను భారీ మోజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రకాష్‌గౌడ్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా కార్మిక పోరాటాలు నిర్వహించాలి






సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జగదీశ్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా కార్మిక పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జగదీశ్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తులేకలాన్‌లో పాషా, నరహరి 34వ వర్ధంతిని నిర్వహించారు. కామ్రేడ్ పాషా, నరహర్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా కార్మిక పోరాటాలు నిర్వహించాలనారు. దున్నేవానికే భూమి కావాలని, వెట్టి చాకిరి, అంటరానితనంపై అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజలను చైతన్యం చేస్తున్న పాషా,నరహరిని ప్రజల మన్నలు పొందారన్నారు. అనేక గ్రామాల్లో పోరంబోకు, గైరాన్, అసైన్మెంట్ భూములు పేదలకు పంపిణీ చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. ప్రజలను చైతన్యం చేస్తున్న నాయకులను కాంగ్రెస్, బీజేపీ దుండగులు మాటుగాసి హత్యచేశారన్నారు. వారి త్యాగాలను వృధాకానియమన్నారు. కార్యకమంలో సీపీఐ(ఎం) మండల కార్య వర్గ సభ్యులు.డి.గణేష్, గ్రామ కార్యదర్శి బి.రమేష్, భాస్కర్, అశోక్, ప్రభాకర్, జంగయ్య, వెంకటమ్మ, భాగ్యమ్మ, నర్సమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్

ఒక్కసారి అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. గురువారం కడ్తాల్ మండలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వేల సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎవరూ ఊహించని విధంగా కాంగ్రెస్‌లో చేరుతున్న ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే పట్టుతో పార్టీ శ్రేణులు అందరూ కలిసి మెలిసి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పర్చాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పేర్కొన్నారు.

పత్తి సాగు పై రైతులకు శిక్షణా కార్యక్రమం



నవతెలంగాణ- పరిగి

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై శుక్రవారం పరిగి మండల పరిధిలోని సయ్యద్‌పల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూర్ డాక్టర్ సి సుధారాణి మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ పద్ధతిలో సాగుకు తేలికపాటి నేలలు చాలా అనుకూలమని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు.

జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, పరిగి ఎడిఎ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తిలో, సాధారణ పత్తితో పోలిస్తే మొక్కల సంఖ్య అధికంగా ఉండటం వలన అధిక దిగుబడి పొందవచ్చని తెలియజేశారు. అధిక సాంద్రత ప్రత్తి పైన రైతులు అవగాహన పెంచుకోవాలని, తప్పకుండా పాటించాలని రైతులకు సూచించారు. ఈ పద్ధతిలో పత్తి ఒకేసారి కోతకు రావడం వలన కూలీల కొరత తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల రైతులు, గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులకు గురి చేస్తామంటే సహించబోం

- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి
- సర్పంచులను కొనుగోలుకు పాల్పడేందుకు ప్రయత్నించిన రేవంత్ రెడ్డిపై ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయాలి



నవతెలంగాణ-కొడంగల్

ఇబ్బందులకు గురి చేస్తామంటే సహించేది లేదని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను బెదిరిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రేవంత్ రెడ్డి మాటలు తప్ప చేసేది ఏమీ లేదన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలన్నారు. ప్రలోభాలకు గురిచేసిన వాయిస్ రికార్డులు కూడా తమ దగ్గర ఉన్నాయని ఎన్నికల కమిషన్‌కు సమర్పిస్తామన్నారు. టీపీసీసీ పదవిని రూ.300 కోట్ల డబ్బులు ఇచ్చి కొన్నాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బహిర్గతంగానే చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ టికెట్లను రూ.10 కోట్ల నుండి 50 కోట్ల వరకు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారన్నారు. కొడంగల్‌లో ప్రలోభపెట్టి కొనాలని చూస్తున్నావు కొడంగల్‌లో నీ ఆటలు సాగవు అని హెచ్చరించారు. డబ్బులతో సర్పంచులను కొందామన్న రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అన్నారు. డబ్బులకు అమ్ముడబోమని సర్పంచులు కొందామని చూసిన వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలని ఎలక్షన్ కమిషన్ అనర్హత వేటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, బాల్ సింగ్, చాంద్ పాషా, కోట్ల యాదగిరి తదితరులున్నారు.

రైతు బంధుపై కాంగ్రెస్ అక్కసు





- తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- కరోనా కంటే డేంజర్ కాంగ్రెస్ కుట్రలను రైతులు గమనించాలి
- కాంగ్రెస్ ను నమ్మితే నట్టేట ముంచడం ఖాయం

నవతెలంగాణ-ఆమనగల్

రైతు బంధుపై అక్కసుతో కాంగ్రెస్ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్, కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమ నగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కేవలం ఎన్నికల కోసం ఆన్ గోయింగ్ పథకాన్ని ఆపాలంటూ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మాణిక్ రావు ఠాక్రే ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ రాసి తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకుందని ఆరోపించారు. అధికారం మీద తప్ప కాంగ్రెస్‌కు రైతుల మీద, వ్యవసాయం మీద ప్రేమ లేదన్నారు. నాడు కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం లాఠీదెబ్బలు తిన్నాం, కరువుతో అల్లాడి అంబలి కేంద్రాల కోసం ఎదురు చూశామన్నారు. అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయతో తెలంగాణ మొత్తం సస్యశ్యామలంగా మారి దేశానికే అన్నం పెట్టే రాష్ట్రంగా అవతరించిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి కల్వకుర్తి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు శాలువాలతో సన్మానించారు. ఆమనగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ కన్వీనర్ నేనావత్ పత్యా నాయక్, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, వడ్డెమోని శివకుమార్, జంతుక కిరణ్, వంకేశ్వరం భీమయ్య, చలిచీమల సతీష్, కాలే విక్రమ్, పురుషోత్తం, సైదులు, కార్తీక్, రాములు, అబ్బు, హనీఫ్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పరిగిలో విజయభేరి బస్సు యాత్ర

- యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు చింతకాయల జంగయ్య ముదిరాజ్



నవతెలంగాణ-కుల్కచర్ల

నేడు పరిగి పట్టణంలో నిర్వహించే విజయభేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతకాయల జంగయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ రెండో విడత బస్సు యాత్రలో భాగంగా నేడు సాయంత్రం 4 గంటలకు పరిగి పట్టణంలో రోడ్ షో కార్యక్రమం ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు స్థానిక కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి పాల్గొంటారని పార్టీ కార్యకర్తలు నాయకులు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

మన పల్లె, మన ప్రాంతాన్ని మనమే పాలించుకుందాం





- మన అభివృద్ధి మనమే చేసుకుందాం
- ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి, రొంపల్లి, నాగ్వరం తండా, నాగ్వారం, బంట్వారం, సల్బత్తాపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కుల, మతాలకు అతీతంగా సోదర భావంతో ఏలాంటి అల్లర్లకూ తావియ్యకుండా శాంతియుతంగా కలిసుండేలా పాలించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. మళ్ళొకసారి కారు గుర్తుకు ఓటు వేసి క్షేమమైన సంక్షేమ పాలనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. మన పల్లె కానీ వ్యక్తి మర్పల్లి వాడినే అని జూటా మాటలు చెప్తూ... మనను ఓట్లు అడగడానికి వస్తే, నమ్మి రెండు సార్లు మనోడే అనుకోని మోసపోయామని, ఇక పై కూడా వారికి ఓట్లు వేసి మనం మోసపోద్దని, మన ఓట్లు మన కారు గుర్తుకు వేసుకొని మన పాలన మనమే చేసుకుందామన్నారు. రొంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నర్సిములు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మా నాన్న గెలుపు అభివృద్ధికి నాంది



- వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డంప్రసాద్ కుమార్ కూతురు అనన్య

నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోనిరాజాపూర్ మోమిన్‌కలాన్ మోమిన్‌కుర్దు గ్రామాల్లో ఎన్నికల్లో భాగంగా గడపగడపకూ ప్రచారంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య, అల్లుడు చైతన్య నిర్వహించారు. వారు మాట్లాడుతూ..'9 ఏండ్లుగా కాంగ్రెస్‌ను వీడకుండా మీకోసం పనిచేసే మా నాన్నను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలి' అని ఆమె అన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 6 గ్యారంటీ పథకాలు అమలు తీరును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాములు మాన్ సింగ్ గఫర్ యూనిస్ మధులపల్లి ప్రవీణ్ కుమార్ నాయకులు కార్యకర్తలు ప్రజలున్నారు.

'బీఆర్ఎస్ కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు'



నవతెలంగాణ-కుల్కచర్ల

బీఆర్ఎస్ కాంగ్రెస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటీ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండలం సక్రియా నాయక్ తండాకు చెందిన యువకులు, మహిళలు 100 మందికి పైగా చౌడాపూర్ బీజేపీ మండలాధ్యక్షులు సి బందయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి సమక్షంలో బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవులు, హరికృష్ణ ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నాయక్, చౌడపూర్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు మాసన్న సీనియర్ నాయకులు పురుషోత్తం, కుల్కచర్ల మండలాధ్యక్షులు మహిపాల్, చౌడపూర్ యువ మోర్చా మండలాధ్యక్షులు శరత్ జిల్లా కార్యవర్గ సభ్యులు దోమ రమేష్ కుమార్, కుల్కచర్ల మండల యువమోర్చా అధ్యక్షులు గడుసు మైపాల్, యువ నాయకులు నరేష్, రఘు, రాము తదితరులు పాల్గొన్నారు.





మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో శిరిడి సాయిబాబా దేవాలయం ఏడో వార్షికోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం వెంకటయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటంపల్లి అంజయ్య,దోమ మండల అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి,మండల జనరల్ సెక్రెటరీ బొంగు మల్లేశం,మాజీ ఎంపీటీసీ వారాల అంజలయ్య,దోమ మండల్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు నర్సింలు పాల్గొన్నారు.

మండల కేంద్రానికి చెందిన టీవీ 9 పరిగి ప్రతినిధి పవన్ కుమార్ రెడ్డి తల్లి బిచ్చమ్మ మృతిచెందారు. మరణించిన విషయం తెలుసుకొన్న బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి దోమకు చేరుకొని ఆమె మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు.

నవతెలంగాణ-దోమ

'పైలెట్' పాదయాత్ర సక్సెస్





- భారీ సంఖ్యలో ప్రజలు
- విజయోత్సవ ర్యాలీని తలపిస్తున్న రోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా జన నీరాజనాలు.. ఘన స్వాగతాలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు ప్రజల ఆశీర్వాదంతో బంపర్ మెజారిటీతో తాండూరులో గెలవబోతున్నానని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తాండూర్ పట్టణ కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని 18వ వార్డులోని కోటేశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణ.. ఆశీర్వాదాలతో బంపర్ మెజారిటీతో గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులతో పాటు ప్రతీ కార్యకర్త ప్రజలు వేల సంఖ్యలో రావడం చూస్తుంటే.. ఇది ఎన్నికల ప్రచారంలాగా కాకుండా విజయోత్సవ ర్యాలీని తలపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. అడుగడుగునా ఘన స్వాగతాలు.. గులాబీ జెండాలతో తాండూరు పట్టణమంతా నిండిపోవడం చూస్తుంటే.. గెలుపు ఖాయమైపోయిందన్నారు. తాండూరు అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. మరొక్కసారి ఆశీర్వదించండి..ఇంతకుమించి రెట్టింపు అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్నపరిమల్, వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను నిండాముంచిన కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం



- ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిన కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేసిన దోమ బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దోమ

రైతులను కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి రైతులను నిండా ముంచిందని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కే.రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ బి. లక్ష్మయ్య పార్టీ అధ్యక్షులు గోపాల్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రైతాంగం కోసం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం 'రైతుబంధు' పథకం ఎన్నికల కోడ్ అనే నెపంతో వారి రాజకీయ లబ్ది కోసం ఎలక్షన్ కమిషన్‌కు 'రైతుబంధు' పథకాన్ని నిలిపి వేయాలని కాంగ్రెస్ లేఖ రాసింది. ఇందుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో రైతుల పొట్ట కొడుతున్న 'కాంగ్రెస్' దిష్టిబొమ్మ దహనం చేస్తూ రైతుల తరపున నిరసన తెలిపారు. రైతు బంధును నిలుపుదల చేయాలనీ ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ చేసిన ఫిర్యాదు మేరకు దోమ గ్రామ రైతులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. తెలంగాణ వచ్చాక వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా పెట్టుబడి సాయం కింద రైతు బంధు ఎంతో మేలు చేస్తున్నాయని రైతులు తెలిపారు. కార్యక్రమంలో రైతు గ్రామ శాఖా అధ్యక్షులు బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్, పాలసంగం డైరెక్టర్ల హన్మంతు, పెంటయ్య, వార్డ్ సభ్యులు డప్పు రమేష్, అంజిలయ్య, బండి సాయిలు, యువ రైతులు రంగి రమేష్, బగ్గాయ్య, గోపల్ గౌడ్, చెంద్ర రెడ్డీ, వెంకటయ్య, అనంతయ్య, శివ, నవీన్, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలి

- తాండూర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో ఎం.శ్రీనివాసరావు



నవతెలంగాణ-తాండూరు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తాండూరు నియోజకవర్గం ఎన్నికల అధికారి ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఆర్.డి.వో . కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులకు, తహసీల్దార్లకు ఎన్నికలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ – ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరుగా నమోదైన ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పౌరులు నైతికతతో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వంద శాతం పోలింగ్ జరిగేలా ఓటర్లకు అందరికీ అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఆర్డీఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని పార్టీల రాజకీయ ప్రతినిధులు, ఏవో మహేష్ గౌడ్, తహసీల్దారులు తారాసింగ్, కిషన్, వెంకట స్వామి, నాయబ్ తహసిల్దార్ విజయేందర్, రెవెన్యూ సిబ్బంది రాజు రెడ్డి, బాల్ రాజ్, సీనియర్ అసిస్టెంట్ మాణిక్ రావు పాల్గొన్నారు.

పదేళ్లు పాలించింది చాలు, ఇక సెలవు ఇద్దాము





- వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం
- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి
- దేవుని బండ తండా సర్పంచ్ మధులత మోహన్ నాయక్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-షాద్‌నగర్

పదేళ్లు పాలించింది చాలని, ఇక బీఆర్ఎస్ నాయకులకు సెలవు ఇద్దామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తో కలిసి దేవుని బండ తాండా, మధురపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని బండ తాండ సర్పంచ్ మధులత మోహన్ నాయక్ గ్రామస్తుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధుర పూర్ గ్రామంలో రెండు వందలకు పైగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మోసాలు చేసి పాలించే దుర్మార్గమైన ప్రభుత్వం మనకొద్దని అన్నారు. గ్రామంలో ఎంతోమంది దళితులు ఉంటే బీఆర్ఎస్ పార్టీ చెంచాలకే సంక్షేమ పథకాలు ఇస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. బీసీ బందు లక్ష రూపాయల సహాయం కూడా కొందరికి ఇచ్చారని అందరికీ ఇవ్వలేదని ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ఇప్పుడు మైనార్టీ బందు పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రజలను డబ్బుల కోసం బానిసలుగా మార్చే విధంగా అమలుకు నోచుకోని హామీలు ఇస్తున్నారని బిఆరెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. డబుల్ బెడ్ రూమ్ కథ కూడా కంచికే చేరిందని, బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటయ్యాయని ఈ రెండు మోసపూరితమైన పార్టీలను ప్రజలు గ్రామాల్లో నమ్మొద్దని కోరారు.

ఫరూక్ నగర్ మండలం దేవుని బండ తండా వాసులు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేయమని ప్రమాణం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన సభలో గ్రామ మహిళా సర్పంచ్ మధులత మోహన్ నాయక్ పార్టీలో చేరగా గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి వెంకట్ రాం రెడ్డి మధురపూర్ సర్పంచ్ శివ రెడ్డి, మాజీ జడ్పిటిసి



శ్యామ్ సుందర్ రెడ్డి, బాబర్ అలీఖాన్, మధురపూర్ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, బొమ్మ అరుణ అంజయ్య గౌడ్, బాల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం







- షాద్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపు ఖాయం
- పాపిరెడ్డి గూడెం సభలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-కేశంపేట

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల సమరంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తనపై చేస్తున్న విమర్శలను మానుకోవాలని అవినీతి,ప్రజా వ్యతిరేక పాలనకు విసుగు చెంది నాసొంత గూడైన కాంగ్రెస్ పార్టీకి చేరుకున్నానని తెలిపారు. నాసొంత గూటికి చేరుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో వీర్లపల్లి శంకర్ విజయం ఖాయమని ఏగ్రామానికి వెళ్లిన విజయ సంకేతాలు వెల్లివిరుస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రాజకీయ గురువు వీరేందర్ రెడ్డి కుటుంబం నుంచి జడ్పీటీసీగా ఎన్నికైన మహిళా ప్రజా ప్రతినిధి అని చూడకుండా అవమానాలకు గురిచేసిన నాయకులకు గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ముగిసే వరకు గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీఆర్ఎస్ పార్టీ అరాచక పాలనకు చరమగీతం పాడుదామన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో పాపిరెడ్డి గూడ గ్రామంలో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇచ్చిందా అని గ్రామ ప్రజలను అడిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ చేయబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపొందించిందని తనను గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట రాంరెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, జగదీశ్వర్, నాయకులు శ్రావణ్ రెడ్డి, బాబర్ ఖాన్,శ్రీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి,ఉమాపతి రెడ్డి, బిక్షపతి, బాలరాజ్, ఆంజనేయులు, పెంటయ్య, అనసూయమ్మ,లింగం యాదవ్ వివిధ గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తి అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
- ఆమనగల్ కడ్తాల్ మండలాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

గత 30 సంవత్సరాలుగా కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నానని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి శుక్రవారం ఆమనగల్, కడ్తాల్ మండలాల్లోని సాలార్‌పూర్, ఆకుతోటపల్లి, శెట్టిపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందరికీ ఇచ్చారు అవకాశం తనకు ఒకసారి అవకాశం కల్పించాలని ఆయన వేడుకున్నారు. పార్టీలు మారకుండా సిద్ధాంతాలకు కట్టుబడి 5 సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి అతి తక్కువ



ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు, అభిమానులు డప్పుల దర్వులతో మంగళ హారతులతో ఆచారికి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, బీజేపీ తాలూకా కోకన్వీనర్ గోరటి నర్సింహ, జిల్లా నాయకులు మల్లేష్, సింగం శ్రీను, కేకే శ్రీను, విక్రమ్ రెడ్డి, రవి రాథోడ్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఒక్క అవకాశం ఇవ్వండి, మీ రుణం తీర్చుకుంటా..

- గెలిచిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేస్తాం
- ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీమ్ భరత్





నవతెలంగాణ-మొయినాబాద్

ఒక్క అవకాశం ఇవ్వండి, మీ రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేనా భీమ్ భరత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హిమాయత్ నగర్ ఠాగూర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా తోడుదొంగలకు అవకాశమిస్తే, వారు స్వలాభాలు తప్ప నియోజకవర్గ అభివృద్ధిని మరిచారని అన్నారు. ప్రజ ల కష్టాలు చూశానని, ప్రజల్లోంచే వచ్చిన తనకు ఒక్క అవకాశం ఇచ్చి, హస్తాన్నీ గెలిపిస్తే మీ రుణం తీర్చుకుంటానని తెలిపారు. నవంబర్ 30న నిర్వ హించే ఎన్నికల్లో హస్తానికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో చేవెళ్ల నియోజకవర్గం నాయకులు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మానయ్య, పీఏసీఎస్ చైర్మెన్ చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకుడు సురేందర్ రెడ్డి, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఫిషర్ మాన్ జిల్లా కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 20 మూగజీవాలు మృత్యువాత

- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల ఆవేదన



నవతెలంగాణ-మొయినాబాద్

వీధికుక్కల దాడిలో 20 మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుత్తి గోపాల్ కొన్నేండ్లుగా ఆ మూగజీవాలను సాకుతూ జీవనం సాగిస్తున్నాడు. తన ఇంటి పక్కన పాకలో రోజువారి మాదిరిగా రాత్రి మూగజీవాలను తోలాడు. ఉదయం పాక తెరిచి చూడగా దాదాపు 20 మేకలు, గొర్రెలపై వీధికుక్కలు దాడి చేయడంతో మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన చూసిన గుత్తి గోపాల్ కన్నీరు పర్యంతమయ్యారు. తన జీవనాధారం మూగజీవాలేనని సుమారుగా రూ.2 లక్షలకు పైగానే నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా వీధి కుక్కల బెడద ఉందని ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. మూగజీవాలు మృత్యువాత పడటంతో బాధితుని కుటుంబం శోకసంద్రంలో మునిగింది. గుత్తి గోపాల్‌కు ఆ మూగ జీవాలే జీవనాధారం కావడంతో ఆర్థికంగా నష్టపోయినందుకు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అంతేకాకుండా భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు ఖాయం

- మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీని యర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు ఖాయమని మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీని యర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన, ఫుల్ సింగ్ తండా గ్రామంలో గడపగడపకు గులాబీ జెం డా కార్యక్రమం చేపట్టారు.కే కసీఆర్ ప్రభుత్వ సంక్షేమం అందాలంటే కేసీఆర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి నిర్మలశ్రీశైలం గౌడ్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పద్మ నరసింహ, మాజీ ఎఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజుబుర్ రెహమాన్ఉపసర్పంచ్ సుధాకర్. సింగిల్ విండో డైరెక్టర్ రఘువర్ధన్ రెడ్డి. మాజీ సర్పంచులు గంజి శ్రీనివాస్. రాములు టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జంగయ్య గౌడ్. నాయకులు మల్లేష్. శేఖర్ యాదవ్. బక్కి వెంకటేష్ శ్యాంసుందర్ రెడ్డి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి బావిలో లభ్యమైన మృతదేహం

- కందుకూరులో ఘటన



నవతెలంగాణ-కందుకూరు

మూడు రోజుల క్రితం చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి పాడుబడ్డ బావిలో శవమై తేలిన ఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శు క్రవారం జరిగింది. బాధిత కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండల కందుకూరి గ్రామానికి చెందిన ఎడ్ల అంజయ్య (40) బుధవారం రాత్రి చేపలు పట్టడానికి వెళ్లుతున్నానని, కుటుంబ సభ్యులకు చెప్పి, ఇంటి నుంచి బయలుదేరారు. అయితే రెండు రోజుల నుంచి అంజయ్య కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు కందుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకోగా, ఊరు చివరలో శివాలయం దగ్గర పాడుపడ్డ బావి దగ్గర చెప్పులు, బట్టలు కనిపించడంతో శుక్రవారం కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ సమక్షంలో పాడుబడ్డ బావిలో నీరు తోడి మృతదేహాని వెలికితీశారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టు నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కారు టైరు పేలి వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆదిబట్ల



కారు టైరు పేలి వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఆదిబట్ల పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మరళి కృష్ణ ప్రసాద రావు (51) టీసీ కంపెనీలో సాఫ్ట్ వేర్‌గా పని చేస్తున్నాడు. మదీనగూడ చందానగర్‌కు చెందిన అతను తన కుటుంబంతో కలిసి వైజాగ్ నుంచి చందానగర్‌కు తమ కారు ఐ టెన్‌లో బయలు దేరారు. అవుటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నంబర్ 12 బొంగులూరు వద్దకు చేరుకోగానే కారు టైర్ ఒక్కసారిగా పేలడంతో మురళికృష్ణ ప్రసాద్‌రావు అక్కడిక్కడే మృతి చెందాడు. అతని కుటుంబం. సభ్యులు సురక్షితంగా ఉన్నారు. స్థానికులు పోలీసులకు తెలుపగా వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మార్చురికీ తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను రకరకాల పూలతో అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భవానీ మాత ఆలయం వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ ఆటాపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ పాల్గొని సద్దుల ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయ పండుగ బతుకమ్మ అని అన్నారు. రకరకాల ఎంగిలి పువ్వులతో బతుకమ్మను పేర్చి, సాక్షాత్తు గౌరమ్మను బతుకమ్మలో చూసుకుని ఆడపడుచులు అందరూ ఒక్క కుటుంబం లాగా కలిసికట్టుగా ఆడిపాడుతూ గౌరమ్మ ఆశీర్వాదం పొందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, పోలేపల్లి ఎంపీటీసీ కుమార్, నాయకులు విజయ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, యాదయ్య, వడ్డే వెంకటేష్, జంగయ్య, ప్రకాష్ గౌడ్, సుధాకర్, సంపత్, విజయ్, రాజు, గిరి, శ్రీశైలం, రవి, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.